వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం

రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

మాట్లాడుతున్న రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం, జనవరి 24: వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మం నగరంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నియోజక వర్గ స్థాయి బూత్ కన్వీనర్ల సమావేశంలో మంత్రి మాట్లాడారు. కార్యకర్తలు ప్రజల మధ్యకు వెళ్లి వారి ఆదరాభిమానాలను చూరగొనాలన్నారు. త్వరలో హైదరాబాద్‌లో జరుగనున్న బూత్ కన్వీనర్ల సమావేశానికి నియోజకవర్గం నుంచి ముఖ్య కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ నగర అధ్యక్షుడు జావిద్, నాయకులు మానుకొండ రాధాకిశోర్, నాగండ్ల దిలీప్‌చౌదరి పాల్గొన్నారు.

కేజీబీవీలో విద్యార్థులకు రోబోటిక్స్‌పై వర్క్‌షాపు

అవగాహన కల్పిస్తున్న అకాడమీ ట్రైనర్ స్పందన

ఖమ్మం రూరల్, జనవరి 24: రూరల్ పరిధిలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో బుధవారం హైదరాబాద్‌కు చెందిన సోహం అకాడమీ నిర్వాహకులు 7, 8, 9 విద్యార్థినులకు రోబోటిక్స్‌పై అవగాహన కల్పించారు. టీం లీడర్ స్పందన రోబోట్స్ పనితీరును వివరించారు. వర్క్‌షాపులో పాల్గొన్న విద్యార్థినులకు నిర్వాహకులు ధ్రువ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఆయేషాబేగం పాల్గొన్నారు.

253 మంది డ్రంకెన్ డ్రైవర్లపై కేసులు

- నంబర్ ప్లేట్ లేని, సైలెన్సర్లను మార్చిన వాహనదారులపైనా..
- గతేడాదిలో నమోదైన డ్రంకెన్ డ్రైవ్ కేసుల్లో జరిమానా
- వివరాలు వెల్లడించిన ట్రాఫిక్ ఏసీపీ సారంగపాణి

బ్రీత్ ఎన్‌లైజర్‌తో టెస్ట్ చేస్తున్న ట్రాఫిక్ ఏసీపీ సారంగపాణి

మామిళ్లగూడెం, జనవరి 24: మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న(డ్రంకెన్ డ్రైవర్స్)పై కేసులు నమోదు చేయడంతోపాటు వారికి జరిమానా, శిక్షలు పడేలా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు ట్రాఫిక్ ఏసీపీ సారంగపాణి తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ప్రకటన చేశారు. అందులోని వివరాలు.. సైలెన్సర్లను మార్చి శబ్ద కాలుష్యంతోపాటు ఇతరులకు ఇబ్బంది కలిగిస్తున్న, ధ్రువపత్రాలు–నంబర్ ప్లేట్ లేకుండా/కనిపించకుండా తిరుగుతున్న వాహనాలను గుర్తించేందుకు నగరంలో ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. పట్టుబడిన వాహనదారులపై కేసులు నమోదు చేస్తున్నారు. ఈ నెలలో ఇప్పటికే డ్రంకెన్ డ్రైవర్లు 253 మంది పట్టుబడ్డారు. డ్రంకెన్ డ్రైవ్‌లో మొదటిసారి పట్టుబడితే కౌన్సెలింగ్ ఇచ్చి, కోర్టుకు అప్పగిస్తున్నారున. తరచూ పట్టుబడిన వారి డ్రైవింగ్ లైసెన్స్ రద్దుకు ఆర్టీఏ ఆఫీసర్లకు సిఫారసు చేస్తున్నారు. గత ఏడాది ఖమ్మం కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో 6,309 మంది పట్టుబడ్డారు. వారిపై కేసులు, చార్జ్ షీట్లు నమోదయ్యాయి. వీరికి న్యాయస్థానం జరిమానాగా మొత్తం రూ.33,51,890, శిక్షలు విధించింది. డ్రంకెన్ డ్రైవర్లకు ప్రతి బుధ, శనివారాల్లో పోలీసులు కౌన్సెలింగ్ ఇస్తున్నారు. మరోసారి ఆ తప్పు చేయకుండా ప్రయత్నిస్తున్నారు. ఇది సత్ఫలితాలను ఇస్తున్నది. గత ఏడాదిలో రెండోసారి పట్టుబడిన డ్రంకెన్ డ్రైవర్ల సంఖ్య 10 నుంచి 15కు మించి లేదు. డ్రంకెన్ డ్రైవింగ్ కేసుల్లో పట్టుబడి శిక్ష ఖరారైన వాహనదారులకు ప్రభుత్వ ఉద్యోగాలు, వీసాలు, పాస్‌పోర్ట్ తదితర విషయాల్లో ఇబ్బందులు తలెత్తుతాయి.

తెలంగాణ ప్రజల గొంతుక 'వద్దిరాజు'

ఎంపీ వద్దిరాజును సన్మానిస్తున్న ఎంపీ నామా, బీఆర్ఎస్ నాయకులు

గిరిజనులతో కలిసి నృత్యం చేస్తున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

ఎంపీ నామా నాగేశ్వరరావు

ఖమ్మం, జనవరి 24: తెలంగాణ ప్రజల గొంతుకను పెద్దల సభలో వినిపిస్తూ రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అని ఎంపీ, బీఆర్ఎస్ లోకసభా పక్ష నేత నామా నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మం నగరంలోని బురహాన్‌పురంలో బుధవారం నిర్వహించిన వద్దిరాజు జన్మదిన వేడుకలో ఆయన మాట్లాడారు. పెట్రోలియం, సహజ వాయువు పార్లమెంటరీ స్థాయి సంఘం సభ్యులుగా రాష్ట్రంలోని ఫిల్లింగ్, ఛార్జింగ్ స్టేషన్స్ ఏర్పాటుకు వద్దిరాజు ఎంతో కృషి చేశారన్నారు. ప్రజాసమస్యలపై దృష్టిసారించి అన్నివర్గాల అభిమానాన్ని చూరగొంటున్నారని కొనియాడారు. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ.. రానున్న లోకసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయనున్న నామా నాగేశ్వరరావు గెలుపు కోసం కార్యకర్తలతో కలిసి పనిచేస్తానని అన్నారు. కొత్తగూడెం, ఇల్లెందు అసెంబ్లీ నియోజకవర్గాల పార్టీ ఎన్నికల ఇన్‌చార్జిగా నామా గెలుపునకు పాటుపడుతానన్నారు. పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర జలవనరుల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వి.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

సంఘాలు, నాయకుల ఆధ్వర్యంలో..

రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర జన్మదిన వేడుకలు బుధవారం బుర్హాన్‌పురంలోని క్యాంప్ కార్యాలయంలో జరిగాయి. ఆయనకు ఎంపీ నామా నాగేశ్వరరావు, బంధుమిత్రులు, ప్రముఖులు, వ్యాపారులు, శ్రేయోభిలాషులు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల గాంధీ అధ్యక్షతన జరిగిన సన్మాన సభలో లోక్‌సభలో బీఆర్ఎస్ పక్ష నేత నామా నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. శుభాకాంక్షలు తెలిపిన అందరికీ ఎంపీ వద్దిరాజు ధన్యవాదాలు తెలిపారు.

భారీ జాతీయ పతాక ప్రదర్శన

ఖమ్మం రూరల్, జనవరి 24: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మం రూరల్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో జీవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం యువ చైతన్య కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు హాజరయ్యారు. అనంతరం విద్యార్థులు భారీ జాతీయ పతాకాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో నారాయణ, సతీశ్, షేక్, ఏడుకొండలు, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

జాతీయ పతాకాన్ని ప్రదర్శిస్తున్న విద్యార్థులు

ప్రచార పోస్టర్ ఆవిష్కరణ

తిరుమలాయపాలెం, జనవరి 24 : ఈ నెల 28వ తేదిన వనపర్తిలో జరిగే తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్రమహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా నాయకుడు మీగడ సైదులు కోరారు. పిండిప్రోలులో బుధవారం జరిగిన సంఘ సమావేశంలో రాష్ట్ర మహాసభల ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. సమావేశంలో నాయకులు కత్తుల భిక్షం, ఏసు, నాగండ్ల పుల్లయ్య, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల నివాళి

మధిరరూరల్, జనవరి 24 : నిధానపురం గ్రామానికి చెందిన అమరవాది సరోజనమ్మ బుధవారం మృతి చెందారు. ఆమె భౌతికకాయాన్ని బీఆర్ఎస్ నాయకులు సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించి. కుటుంబస భ్యులకు సానుభూతి తెలిపారు. నివాళి అర్పించిన వారిలో నాయకులు నాగేశ్వరరావు, సత్యనారాయణరెడ్డి, కోటేశ్వరరావు, కోటిరెడ్డి, నాగేశ్వరరావు, భాస్కర్‌రెడ్డి ఉన్నారు.

ఆయకట్టుకు నీరివ్వాలని వినతి

ఖమ్మం కమాన్‌బజార్, జనవరి 24: నాగర్జున సాగర్ ఎడమ కాలువ ఆయకట్టుకు నీరివ్వాలని కోరుతూ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని బుధవారం హైదరాబాద్‌లో సీపీఎం, రైతు సంఘం నాయకులు వినతిపత్రం ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుదర్శన్, కార్యదర్శి టి.సాగర్, నాయకుడు శోభన్, నాయకులు నవీన్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పశువైద్య శిబిరం

ముదిగొండ, జనవరి 24 : గంధసిరి గ్రామంలో పశువైద్య శాఖ ఆధ్వర్యంలో పశువులు, లేగ దూడలకు నట్టల నివారణ మందు వేశారు. పశువైద్యాధికారి అశోక్ మాట్లాడుతూ గ్రామాల్లోని పశువైద్యశాలల సేవలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజుల సుజాత, శంకరయ్య, గోపాల మిత్రలు పాల్గొన్నారు.

వార్డు సభ్యురాలి హఠాన్మరణం

పెనుబల్లి, జనవరి 24: పెనుబల్లి వార్డు సభ్యురాలు చల్లపల్లి వెంకటసత్యావతి (37) బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతిచెందారు. సర్పంచ్ తావునాయక్, బీఆర్ఎస్ నాయకులు కోటగిరి సుధాకర్‌బాబు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు సత్యావతి మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పాఠశాలల్లో క్రీడాపోటీలు

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 24: నగరంలోని విన్‌ఫీల్డ్ పాఠశాలలో బుధవారం వార్షిక క్రీడోత్సవాన్ని డైరక్టర్లు మన్నె కిషోర్‌కుమార్, పోలవరపు శ్రీకాంత్, గద్దె పుల్లారావు ప్రారంభించారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో వార్షిక క్రీడాపోటీలను యూత్ స్పోర్ట్స్ అనిల్‌కుమార్ ప్రారంభించారు. డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ స్వప్న పాల్గొన్నారు. త్రివేణి పాఠశాలలో క్రీడోత్సవాన్ని టూటౌన్ సీఐ కుమారస్వామి ప్రారంభించారు. డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు అందజేత

చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

కొణిజర్ల, జనవరి 24: మండలంలోని పలుగ్రామాలకు చెందిన 24 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ బుధవారం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గోసు మధు, సర్పంచులు సూరంపల్లి రామారావు, పరికపల్లి శ్రీను, రాయల పుల్లయ్య, ఆత్మ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, తహసీల్దార్ తఫజ్జుల్‌హుస్సేన్ పాల్గొన్నారు.

తీగలబంజరలో పశువైద్యశిబిరం

కొణిజర్ల, జనవరి 24: మండలంలోని తీగలబంజరలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ సంయుక్తంగా ఏర్పాటు చేసిన గోపాలమిత్ర పశు వైద్య శిబిరాన్ని జడ్పీటీసీ పోట్ల కవిత, సర్పంచ్ అబ్దుల్‌బీ బుధవారం ప్రారంభించారు. సిబ్బంది 42 పశువులకు గర్భకోశ వ్యాధులకు, 16 సాధారణ చికిత్సలు అందించారు. కార్యనిర్వహణాధికారి డాక్టర్ కిశోర్ మండల పశువైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్‌నాయక్ పాల్గొన్నారు.

రేపటి నుంచి టెక్నో కల్చరల్ ఫెస్ట్

ఖమ్మం రూరల్, జనవరి 24: ఈ నెల26,27వ తేదీల్లో తమ కళాశాలలో జాతీయస్థాయి టెక్నో కల్చరల్ ఫెస్ట్ నిర్వహించనున్నట్లు ప్రియదర్శిని మహిళా ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్‌బాబు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీ ముగింపు సభకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు.అతిథులుగా కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులాధిపతి ఆచార్య టీ రమేశ్ తదితరులు హాజరవుతారన్నారు.

ముమ్మరంగా రోడ్డు నిర్మాణ పనులు

వైరాటౌన్, జనవరి 24: ఎన్నో ఏళ్లుగా అసంపూర్తిగా ఉన్న వైరా–మధిర రోడ్డు డబుల్ రోడ్డుగా నిర్మిస్తున్నారు. వైరా రింగు రోడ్డు సెంటర్ నుంచి సుమారు 60 అడుగుల వెడల్పుతో ఇందిరమ్మ కాలనీ వరకు సెంట్రల్ లైటింగ్, డివైడర్, రోడ్డు విస్తరణ పనులకు గత ప్రభుత్వం రూ.12కోట్ల కేటాయించింది. అనంతరం సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ రావడంతో నిర్మాణ పనులు నిలిచిపోయాయి. పనులు చేపట్టాలని సంబంధిత అధికారులు ఆదేశాలు జారీ కావడంతో ఆర్‌అండ్‌బీ అధికారులు రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు.

ఇంటర్ టాపర్లకు సన్మానం

సత్తుపల్లి, జనవరి 24: గతేడాది ఇంటర్ ఫలితాల్లో హెచ్ ఈసీ గ్రూపులో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించిన దాసరి సిరిని బుధవారం ఎమ్మెల్యే మట్టా రాగమయి సత్కరించారు. పట్టణంలో బుధవారం చరిత్ర పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిరికి చరిత్ర ప్రతిభా పురస్కారంతో పాటు రూ.3 వేలు అందజేశారు. అదేవిధంగా హెచ్ఈసీ గ్రూపులో రాష్ట్రస్థాయిలో మంచి మార్కులు సాధించిన టీ విషయ, పీ అంజలి, మౌనికను సత్కరించి పురస్కారాలు అందజేశారు.

ఈ -కేవైసీ పూర్తి చేయాలి

చింతకాని, జనవరి 24 : ప్రజలంతా ఈ నెలాఖరు లోపు సమీప ఆహార భద్రతా దుకాణాల వద్ద ఈ కేవైసీ పూర్తి చేయించుకోవాలని అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్ తెలిపారు. చింతకాని రేషన్ దుకాణాన్ని బుధవారం ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో డీఎస్‌వో చందన్‌కుమార్, నాయబ్ తహసీల్దార్లు, రేషన్‌డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

నర్సరీల పరిశీలన

వైరా రూరల్, జనవరి 24: మండలంలోని పాలడుగులో ఏర్పాటు చేసిన నర్సరీని బుధవారం డీఆర్‌డీఏ క్లస్టర్ ఏపీడీ శ్రీదేవి బుధవారం నర్సరీలో పెరిగిన మొక్కలను త్వరగా నాటించాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. అనంతరం 2021లో జరిగిన ఉపాధి హామీ పనులపై రైతులను, ఉపాధిహామీ కూలీల ఇళ్లకెళ్లి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏపీవో అనురాధ, పంచాయతీ కార్యదర్శి గరికపాటి కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ ప్రవీణ్ పాల్గొన్నారు.

వరలక్ష్మికి నివాళి

వైరారూరల్, జనవరి 24: మండలంలోని లింగన్నపాలెం గ్రామానికి చెందిన ధూళిపాళ్ల వరలక్ష్మి బుధవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న పలువురు వరలక్ష్మి మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. నివాళి అర్పించిన వారిలో వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, మాజీ ఎంపీపీ కృష్ణార్జున్‌రావు, ప్రసాద్, విజయ్ ఉన్నారు.

షటిల్ కోర్టు ప్రారంభం

సత్తుపల్లి రూరల్, జనవరి 24: పట్టణంలోని కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన షటిల్ కోర్టును బుధవారం సీనియర్ సివిల్‌జడ్జి అరుణకుమారి ప్రారంభించి మాట్లాడారు. ప్రతిఒక్కరూ షటిల్ కోర్టును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్‌జడ్జి ఆయేషాసరీన్ పాల్గొన్నారు.

వంద శాతం ఫలితాలు సాధించాలి

కొణిజర్ల, జనవరి 24: పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో వంద శాతం ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ సూచించారు. బుధవారం మండలంలోని పల్లిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు.

ఆర్టీసీ బస్సులో బ్యాగు చోరీ

రూ.18 లక్షల విలువైన ఆభరణాల అపహరణ

సత్తుపల్లి రూరల్, జనవరి 24: ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ఓ మహిళ నుంచి గుర్తుతెలియని వ్యక్తులు బంగారం, వెండి ఆభరణాలు, నగదును అపహరించిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. బుధవారం సీఐ మోహన్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడేనికి చెందిన అంగోతు లలిత సోమవారం సాయంత్రం సత్తుపల్లి బస్టాండ్‌లో అశ్వారావుపేట వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఎక్కింది. ఆమె వెంట తెచ్చుకున్న బ్యాగులో బంగారం, వెండి ఆభరణాలు, నగదును ఉంచింది. అశ్వారావుపేట బస్టాండ్‌లో దిగిన తర్వాత బ్యాగు కత్తిరించి ఉండడాన్ని చూడగా బ్యాగులో ఉన్న బంగారు ఆభరణాలు, నగదు అపహరించినట్లు గుర్తించిందని సీఐ తెలిపారు. రూ.11వేలు, రూ.18లక్షల విలువైన ఆభరణాలు, చోరీ అయినట్లు సీఐ తెలిపారు. బాధితురాలు లలిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

మొక్కజొన్న పంటల పరిశీలన

పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖ అధికారులు

ఎర్రుపాలెం, జనవరి 24: హైదరాబాద్ మొక్కజొన్న పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ డీ.భద్రు, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ బీ.మల్లయ్యలుమండల వ్యవసాయాధికారి విజయభాస్కర్‌రెడ్డి, సాంకేతిక వ్యవసాయ అధికారి టి.ఛాయరాజ్‌తో కలిసి మండలంలో రైతులు సాగుచేసిన మొక్కజొన్న పంటలను బుధవారం పరిశీలించారు. పంట పూత సమయంలో యూరియాతో పాటు పొటాష్ ఎరువులను అందించినట్లైతే గింజ నాణ్యత పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో రాజుపాలెం సర్పంచ్ బూసుపల్లి వెంకటరెడ్డి, సహకార సంఘం అధ్యక్షుడు వెన్నపూస కృష్ణారెడ్డి, ఎంఈవోలు జిష్ణు, బాలకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

ఎంపీ నామా సంతాపం

ఖమ్మం, జనవరి 24: బీఆర్ఎస్ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు బుధవారం నగరంలో పర్యటించారు. ప్రకాష్‌నగర్‌కు చెందిన దేవులపల్లి రామచంద్రయ్య గౌడ్ మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. ఆయన కుటుంబీకులను ఓదార్చారు.

ఆటో, ట్రాక్టర్ ఢీ : ఒకరికి తీవ్రగాయాలు

మధిర రూరల్, జనవరి 24: ఆటో– ట్రాక్టర్ ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన ప్రకారం బుధవారం రాత్రి దెందుకూరు నుంచి తొండల గోపవరం వెళ్లు రహదారిపై ఆటో, ట్రాక్టర్ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఎన్టీఆర్ జిల్లా జయంతి గ్రామానికి చెందిన గూడూరు శ్రీనివాసరెడ్డి అనే వ్యక్తికి తీవ్రగాయాలు కాగా మరో ఇద్దరికి స్వల్పగాయాలయ్యాయి. వారిని మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఓటువిలువపై చిత్రలేఖన పోటీలు

విద్యార్థులను అభినందిస్తున్న ఆర్ట్ టీచర్

ఖమ్మం రూరల్, జనవరి 24: జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని తెల్దారుపల్లి గ్రామ ఉన్నత పాఠశాలలో బుధవారం చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఓటు విలువను చాటుతూ విద్యార్థులు నేహా, శ్రీజ, పూజిత వరుస స్థానాలను కైవసం చేసుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మండల స్థాయికి ఎంపిక కాగా, వీరిని ఆర్ట్ టీచర్ నాగేశ్వరరావు తదితరులు అభినందించారు.

తెగిన గూడ్స్ బోగీల లింక్

రైళ్ల రాకపోకలకు అంతరాయం

నాగులవంచలో నిలిచిన గూడ్స్ రైలు

చింతకాని, జనవరి 24: విజయవాడ నుంచి వరంగల్ వైపు వెళ్తున్న గూడ్స్ రైలుకు చెందిన రెండు బోగీల మధ్య ఉన్న లింకు తెగింది. రైల్వే గేట్ వద్ద గేట్‌మేన్ ఈ విషయాన్ని గుర్తించి లోకోపైలట్‌కు సమాచారం అందించడంతో ప్రమాదం తప్పింది. ఈ ఘటన బుధవారం సాయంత్రం ఖమ్మం జిల్లా చింతకాని మండల పరిధిలోని నాగులవంచ రైల్వేస్టేషన్ సమీపంలో జరిగింది. తెలిసిన వివరాల ప్రకారం.. నాగులవంచ రైల్వేస్టేషన్ సమీపంలోని రైల్వే గేటు వద్ద విధులు గేట్‌మేన్ విధులు నిర్వర్తిస్తుండగా వరంగల్ వైపు వెళ్తున్న గూడ్స్ బండి పెద్ద శబ్దాలతో వస్తున్నది. గేట్‌మేన్ బోగీల మధ్య లింక్ తెగి ఒక భాగం వెనుకనే ఆగిపోవడాన్ని గుర్తించి వాకీటాకీ ద్వారా వెంటనే లోకో పైలట్‌కు సమాచారం ఇచ్చాడు. లోకోపైలట్ వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి రైలును ఆపాడు. యుద్ధప్రాతిపదికన రైల్వే ఇంజినీర్లు, సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మరమ్మతులు నిర్వహించి బోగీలను తిరిగి కలిపారు. సుమారు గంట పాటు ఈ తంతు జరగడంతో విజయవాడ, ఖమ్మం వైపు వెళ్లే రైళ్లన్నీ ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. మరమ్మతుల తర్వాత గూడ్స్ రైలు ముందుకు ప్రయాణం సాగించింది. అనంతరం అటు వైపు వెళ్లే ప్యాసింజర్స్, ఎక్స్‌ప్రెస్‌లు యథావిధిగా నడిచాయి.

రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన

వైరాటౌన్, జనవరి 24: ఏన్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా బుధవారం రోడ్డు భద్రతపై విద్యార్థులకు సత్తుపల్లి ఎంవీఐ పుల్లారావు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రయాణాలు చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, ద్విచక్ర వాహనాలపై వెళ్లేటప్పుడు నడిపే వ్యక్తితో పాటు వెనుక కూర్చొన్న వ్యక్తి హెల్మెట్ ధరించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దన్నారు. ఎక్కడైనా రోడ్డు ప్రమాదాలు జరిగితే ప్రథమ చికిత్స అందించి 108, 101, 104లకు సమాచారం అందించాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులచే రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్–1** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **నరాల శైలజ, వయస్సు** : 32 సం॥లు, భర్త : **రమేష్, నివాసం** : ప్లాట్ నెం. 209, మైత్రి అపార్ట్‌మెంట్, గొల్లగూడెం, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంత రములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా అశ్వారెన్సులు రిజిష్ట్రారు మరియు ఖమ్మం జాయింట్ సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలో, ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్, ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని, మల్లెమడుగు రెవిన్యూ సర్వే నెం. 270/ఇ మింజుమలే, భాళీ స్థల ప్లాటు నెం. 131, విస్తీర్ణం : 200-00 చ॥గ॥ = 167-22 చ॥మీ॥ **డాక్యుమెంట్ నెంబర్ : 1191/2021** గలట్టి స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు** : 30 అడుగుల వెడల్పు గల రోడ్డు, **పడమర** : ప్లాటు నెం. 148, **ఉత్తరం** : ప్లాటు నెం. 130, **దక్షిణము** : 30 అడుగుల వెడల్పు గల రోడ్డు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్–1** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **సోమగాని యల్లారావు, వయస్సు** : 34 సం॥లు, తండ్రి : **ఉపేందర్‌రావు, వృత్తి** : వ్యాపారం, **నివాసం** : ఇ.నెం. 2-1-353/3, ప్లాట్ నెం. 104, శ్రీసాయి విశ్వనాథ అపార్ట్‌మెంట్, ట్రంక్ రోడ్డు, ఖమ్మం నగరము, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుట